

వ్యసనాలకు బానిసలైతే జీవితాలు నాశనం

ప్రజాశక్తి-గండేపల్లి

యువత చెడు అలవాట్లకు బానిసై వారి జీవితాలు నాశనం చేసుకోవద్దని తద్వారా తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయకూడదని ఎఎస్పి ప్రేమ్ కాజల్ అన్నారు. గురువారం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీలో మాదక ద్రవ్యాల వాడకం, అనర్థాల గురించి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. తొలుత విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలేజీల్లో చదువుకునే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలకి పాల్పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్యానికి ఏదీ భరోసా

- ఇఎస్ఐ డిస్పెన్సరీల్లో సేవలు నిల్
- వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత
- కొనసాగుతున్న ఆసుపత్రి పనులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

'అనారోగ్య సమస్యలతో నెలలో రెండు మూడుసార్లు ఆస్పత్రికి వస్తుంటాను. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మందులు తీసుకుని వెళుతున్నాను. వారంలో రెండు రోజులు మాత్రమే ఇక్కడకు డాక్టర్ వస్తున్నారని సిబ్బంది తెలిపారు. అత్యవసమైతే ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాల్సి వస్తోంది.' కోరమండల్ కంపెనీలో పని చేస్తున్న అడపా శ్రీను కాకినాడ రూరల్ వలసపాకల డిస్పెన్సరీకి వైద్యం కోసం వెళితే సమస్యలపై ఇలా తెలిపారు. ఇలా అనేకమంది కార్మికులకు ఇఎస్ఐ డిస్పెన్సరీల్లో వైద్య సేవలు సక్రమంగా అండడం లేదు.

కాకినాడ ఇఎస్ఐ ఆస్పత్రికి అనుబంధంగా కాకినాడ రూరల్ సర్పవరం, వలసపాకల ప్రాంతాల్లో ఉన్న డిస్పెన్సరీల్లో కార్మికులకు అరకొర వైద్య సేవలే దిక్కవుతున్నాయి. దీంతో కార్మికుల ఆరోగ్యానికి భరోసా ప్రశ్నార్థకంగా మారింది. కాకినాడ సాంబమూర్తినగర్‌లో ఇఎస్ఐని 1960లో సువిశాల స్థలంలో పలు భవనాలలో ఏర్పాటు చేశారు. అవి శిథిలావస్థకు చేరడంతో వాటిని కూల్చి కొత్త వాటిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉండడంతో సర్పవరం, వలసపాకలలోని డిస్పెన్సరీల్లో కార్మికులకు కేవలం ఒపి వైద్య సేవలు మాత్రమే అందిస్తున్నారు. ఇక్కడకు కాకినాడ, యానాం, సామర్లకోట పరిధిలో వివిధ పరిశ్రమలు, సంస్థలో పని చేస్తున్న కార్మికులకు ఒపి సేవలను అరకొర వైద్య సిబ్బందే వైద్యం అందించాల్సి వస్తుంది. కాకినాడ చుట్టుపక్కల మండలాలకు చెందిన సుమారు 60 వేలమంది కార్మికులు వీటి పరిధిలో ఉన్నారు.



వలసపాకల గ్రామంలోని డిస్పెన్సరీ

నామమాత్రపు సేవలే దిక్కు

వలసపాకలు, సర్పవరంలో డిస్పెన్సరీలకు రోజుకు 200 నుంచి 250 మంది వరకూ కార్మికులు వారి కుటుంబ సభ్యులు కలిపి నెలకు సుమారు 1800 మంది వరకూ ఓపి వైద్య సేవలు కోసం వస్తున్నారు. వీటిల్లో ఒక డిస్పెన్సరీకి ఒక్కరు కూడా ల్యాబ్ టెక్నీషియన్లు లేరు. దీంతో వివిధ వైద్య పరీక్షల కోసం కార్మికులు ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. ఒక్కరే ఫార్మాసిస్ట్ రెండు చోట్ల విధులు నిర్వర్తించే దుస్థితి నెలకొంది. వలసపాకల డిస్పెన్సరీలో ఇద్దరు వైద్యులు పని చేయాల్సి ఉంది. ఒక్కరు కూడా లేరు. రాజమండ్రి నుంచి వారంలో సోమవారం, గురువారం మాత్రమే ఒక వైద్యుడు వస్తున్నారు. ఆయన కూడా ఒక పూట మాత్రమే సేవలు అందిస్తున్న పరిస్థితి. ఇద్దరు వైద్యులు, అటెండర్, స్లీపర్, వాచ్‌మేన్, ఒక తోటీ, ఎఎన్ఎం ఇలా 11 మంది సిబ్బందికి గానూ ఒక స్టాఫ్ నర్సు, ఒక యుడిసి, ఒక ఎఎన్ఒ మాత్రమే పని చేస్తున్నారు. సర్పవరంలో కూడా 9 మంది ఉండాల్సి ఉంది. ఒక వైద్యుడితో సహా మరో నలుగురు మాత్రమే పని చేస్తున్నారు. ఇలా అరకొర సిబ్బందితో సేవలు అందుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. రోగులు, గర్భిణులు, చిన్నారులకు రోగ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు తగినంత సిబ్బంది లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పూర్తిస్థాయిలో మందులు సరఫరా కాకపోవడంతో సమస్యలు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. బయట కొనుగోలు చేసుకుంటున్నామని చెబుతున్నారు. చిన్న వైద్యానికి కూడా ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న నిర్మాణం

కాకినాడ సాంబమూర్తి నగర్లో సుమారు రూ.110 కోట్లతో 100 పడకల సంఖ్యతో నూతన ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 2020 ఫిబ్రవరి 26న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖామంత్రి సంతోష్ కుమార్ పనులకు శంఖుస్థాపన చేశారు. మధ్యలో పనులు నిలిచిపోగా ప్రస్తుతం శరవేగంగానే నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలంటే మరో 6 నెలలు సమయం పట్టే అవకాశం ఉంది.



ఇబ్బందులు పడుతున్నాము

సుగర్ కోసం మందులు వాడుతున్నాను. వైద్యులు ఎప్పటికప్పుడు పరీక్షలు చేసి మందులు మార్పు చేయాల్సి ఉంది. ఇక్కడ పరీక్ష చేయడానికి లాబ్ సౌకర్యం లేదు. కార్మికులకు సరైన వైద్య సేవలు అండడం లేదు. ప్రభుత్వం పట్టించుకుని సిబ్బందిని నియమించాలి.

- బివి.సత్యనారాయణ,కార్మికుడు, సర్పవరం



సేవలు నామమాత్రమే..

కాకినాడ పోర్టులో గత పదేళ్లగా పనిచేస్తున్నాను. భుజం నొప్పి రావడంతో వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. వలసపాకల ఆస్పత్రిలో సిబ్బంది మందులు ఇచ్చి పంపుతున్నారు. పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి.

- వాడ్రేవు సత్తిబాబు, పోర్టు కార్మికుడు, జగన్నాధపురం, కాకినాడ.

21లోపు నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోటలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల సామూహిక గృహప్రవేశాలకు త్వరలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ రానున్న నేపథ్యంలో ఈనెల 21వ తేదీలోగా పనులను పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా గురువారం తొలుత సామర్లకోట మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాలులో కలెక్టర్ కృతికా శుక్లా,జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ జి.వీరేశ్వర ప్రసాద్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణం, రహదారులు, విద్యుదీకరణ, స్వాగత ద్వారం తదితరాలపై సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా పనుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలకు మార్గనిర్దేశం చేశారు. పూర్తిస్థాయిలో వనరులు అందుబాటులో ఉన్నందున పనులను పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ప్రతి ఇంటికీ మంచినీటి ట్యాప్ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. చిల్డ్రన్ పార్క్, ప్లాంటేషన్ తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టరు ఆదేశించారు. అనంతరం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబుతో కలిసి జి.రాగంపేటలోని జగనన్న కాలనీ లే అవుట్లను సందర్శించారు. పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ పీడీ బి. సుధాకర్ పట్నాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు ఎన్‌వివి.సత్యనారాయణ, జె.సీతారామారావు, డ్వామా పీడీ అడపావెంకటలక్ష్మి, మెప్మా పీడీ బి.ప్రియంవద, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌డిఒలు పి.నారాయణమూర్తి, కె.ప్రసాద్ రాజు, తహశీల్దారు ఎస్.లక్ష్మీనరసకుమారి, ఎంపిడిఒ డి.శ్రీలలిత, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కాలనీలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, దొరబాబు, జెసి

శ్మశానం నిర్మించాలని మృతదేహంతో ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ బాబా నగర్‌లో కొన్నేళ్లుగా శ్మశాన వాటిక లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే స్మశాన వాటిక చూపించాలని గురువాంర మృతదేహంతో గ్రామస్తులు ధర్నా చేశారు. గ్రామానికి చెందిన బొక్కా సత్యం గురువారం మరణించడంతో ఆయన మృతదేహంతో బాబా నగర్, గాడిమొగ వెళ్లే మెయిన్ రోడ్డుపై సుమారు గంట సేపు ధర్నా చేశారు. ధర్నా చేస్తున్న ప్రజల వద్దకు విఆర్ఒలు అర్జున్, లోవరాజు వచ్చి గోపాలపురం వద్ద ఒక స్థలాన్ని ఖననానికి చూపించారు. దీంతో మృతదేహాన్ని ఆ స్థలంలో ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

వినియోగదారుల చట్టంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వినియోగదారుల చట్టం - 2019పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని డిఎస్ఒ ఎంవి.ప్రసాద్ అన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో జె.సీతారామారావు అధ్యక్షతన వినియోగదారుల చట్టం-2019పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కన్స్యూమర్స్ క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ వినియోగదారులకు సంబంధించిన పలు అంశాలపై ప్రసంగించారు. ఈ సమావేశంలో కన్స్యూమర్ కమిషన్ జడ్జి సిహెచ్.సుశి, డిఇఒ డి.సుభద్ర, తూనికలు, కొలతలు ఇన్స్పెక్టర్ వి.మోహన్, జిల్లా కన్స్యూమర్ కన్వీనర్ బి.రమాదేవి, శివమూర్తి, కన్స్యూమర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సూర్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు సిహెచ్.జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

'రవీంద్ర భారతి' వద్ద తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ అశోక్ నగర్‌లోని రవీంద్ర భారతి పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఆందోళన నిర్వహించారు. వారం రోజుల నుంచి పాఠశాల తెరవకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. రవీంద్ర భారతి యాజమాన్యం పాఠశాల భవన యజమానికి సుమారు నాలుగేళ్ల నుంచి అద్దె బకాయి ఉందన్నారు. యజమాని పలుమార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినా రవీంద్ర భారతి యాజమాన్యం స్పందించకపోవడంతో యాజమాని వచ్చి బలవంతంగా తాళాలు వేశారని చెప్పారు. యాజమాన్యం తీరువల్ల వారి పిల్లలు చదువుకు దూరం అవుతారనే ఆవేదనను వారు వ్యక్తం చేశారు. తక్షణమే విద్యాశాఖ ఈ సమస్యను పరిష్కరించి తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. దీనిపై పాఠశాల ప్రిన్సిపల్ షీలా బాబు మాట్లాడుతూ ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యానపికి తెలిపామని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు

సేవలు విస్తృతం చేయాలని ఎఐసిసి నిర్ణయం


ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) నిర్ణయించింది. కాకినాడ జిల్లా విస్తత స్థాయి సమావేశం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో, అధ్యక్షులు రిక్కీ గూటమ్ అధ్యక్షతన స్థానిక రమణయ్యపేట బెరాకా బ్లెస్సింగ్ చర్చ్‌లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ చార్లెస్ నల్లమిల్లి, సతీమణి శోభాగ్రేస్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా రాబోవు రోజులలో ఎఐసిసి ఆధ్వర్యంలో మరిన్ని విస్తత కార్యక్రమాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందించారు. దీనిలో భాగంగా క్రైస్తవులు, క్రైస్తవ సంఘాల సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రెడ్డి అంకిత్, రెడ్డి రూఫస్, మోజెస్ బెన్నీ, ఎస్ఇ.ప్రశాంత్ కుమార్, బిషప్ జోసెఫ్ బెన్నీ, పరిమి ఐజక్, మిస్సా విజయ్ కుమార్, శీరం ఐజక్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు

కార్టూ'నిజం'



మోడీ మౌనం



పనులు ప్రారంభించిన ఎంఎల్ఎ చంటిబాబు

సంక్షేమ పథకాలతో పాటు ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి-గండేపల్లి

నిరుపేద లందరికీ సంక్షేమ పథకాలతో పాటు ఇళ్ల స్థలాలు, గృహాలను వైసిపి ప్రభుత్వం నిర్మించి ఇచ్చిందని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. గురువారం నీలాద్రిరావు పేటలో సర్పంచ్ ముల్లంపాక సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సంక్షేమ పథకాలు అందాయా, లేదా అని ప్రజలను ఆరా తీశారు. ఎవరికైనా ఎటువంటి సంక్షేమ పథకం అందకపోయినా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారు. అనంతరం పోలవరం గట్టు పక్కన ఇళ్ల స్థలాల కోసం మట్టి తవ్వే కార్యక్రమాన్ని ప్రారంభించరాడు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగళ్ల దొరబాబు, జెడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, యువ నాయకులు జాస్తి వసంత్, పోకల సుబ్బారావు, ఎంపిడిఒ వెంకటరామన్, తహశీల్దారు కెవివి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తరంగిణి, ఎపిఎం సన్యాసిరావు, ఆర్డబ్ల్యూఎస్ జెఇ సుబ్బలక్ష్మి, ఎపిఒ గంగాభవాని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ కె.రామిరెడ్డి తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్ఎఫ్‌సిఎల్‌తో రియల్ ఎస్టేట్

ప్రజాశక్తి-కాకినాడ

రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఎన్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం రైతుల ఉసురు కొట్టి గ్రీన్ కో గ్రూపునకు చెందిన బిఎం గ్రీన్ అమోనియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అమ్మడం. దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు. గురువారం స్థానిక పొన్నమండ రామచంద్ర భవన్‌లో సిపిఐ బస్సు యాత్ర పోస్టర్‌ను మధు ఆవిష్కరించారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఎన్ఎఫ్‌సిఎల్ పరిశ్రమ 1,127 ఎకరాల్లో ఉందని, ఊరికి ఆనుకుని ఉండడంతో ఆనాడు 789 ఎకరాలను గ్రీన్‌బెల్ట్‌కు కేటాయించారన్నారు. ఎన్ఎఫ్‌సిఎల్ కాకినాడ ప్రజల ఆస్తి అని, నష్టం పేరుతో పరిశ్రమ మూసివేస్తే ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెదిరెడ్ల సత్యనారాయణ, పిఎస్.నారాయణ, టి.అన్నవరం, బొబ్బిలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రత్నగిరికి మినీ బస్ బహూకరణ

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానంలో స్వామి వారి సత్యవిదియ (ఆవిర్భావం) ఉత్సవాల సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వామివారికి రూ.30 లక్షల విలువైన మినీ బస్సును బహూకరించారు. ఉత్సవాలను వీక్షించేందుకు విచ్చేసిన ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖారా దేవస్థానం ఇఒ ఆజాద్‌కు బస్సు తాళాలు అందించారు. దినేష్ కారా మాట్లాడుతూ ఈ మినీ బస్సు వల్ల ఘాట్ రోడ్డు మలుపుల వద్ద సులువుగా తిరిగేందుకు వీలవుతుందన్నారు. దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, ఎస్‌బిఐ సిజిఎం నవీన్ కుమార్ ఝా, జిఎం హేమంత్ కుమార్, డిజిఎం ప్రమోద్ కుమార్ మిశ్రా, ఆర్ఎం.సురేష్ బాబు, బియ్యం రఘురాం పాల్గొన్నారు

ఘనంగా సత్యవిదియ ఉత్సవాలు

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరిపై సత్యదేవుని ఆవిర్భావం దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్య విదియ ఉత్సవాలను దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ ఐవి.రోహిత్ గురువారం ఘనంగా ప్రారంభించారు. స్వామివారి ప్రధానాలయంలో వివిధ వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా పుష్పాలంకరణ చేశారు. అధికారులు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శుక్రవారం నిర్వహించే పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ పర్యవేక్షణాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు

కాల్షియం లోపిస్తే కీళ్ల సమస్యలు

ప్రజాశక్తి కాకినాడ రూరల్

వయసు పెరిగేకొద్దీ కీళ్లలో వచ్చే అరుగుదల, ఎముకల్లో కాల్షియం తగ్గడం వంటి కారణాలతో కీళ్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్లు పైబడిన వారికి మోకాళ్లు, ఇతర కీళ్లలో నొప్పులు మొదలవుతాయని అన్నారు. సాధారణంగా కీళ్ల నొప్పులు ఉదయం లేవగానే అత్యధికంగా ఉంటాయని అన్నారు. కీళ్లు ఎర్రగా, వేడిగా మారి విపరీతమైన నొప్పితో బాధిస్తాయన్నారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి-పెదపూడి

మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పి క్రైస్తవులకు రక్షణ కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆంధ్ర మాలమహానాడు అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు డిమాండ్ చేశారు. పెదపూడిలో గురువారం పాస్టర్స్ ఫెలోషిప్, మాలమహానాడు, భారత కార్మిక సంఘాల సమాఖ్య, పలు ప్రజాసంఘాలు అధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మణిపూర్‌లో హింసకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య కాకినాడ జిల్లా కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ మూర్తి, పాస్టర్ల ఫెలోషిప్ సంఘం ప్రతినిధి డాక్టర్ జి.అమృతరావు, దేవిడ్ రాజు, జైబీమ్ భారత్ పార్టీ జిల్లా నాయకుడు బుంగా సతీష్ కుమార్. రాజేష్, ఎన్.రాజు, సాంబత్తుల శ్రీను, ఇనకోటి రాంబాబు, సాంబత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సంఘాల నాయకులు

ఈ క్రాప్, పిఎం ఫసల్ యోజనపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ,రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రైతులకు ఈ క్రాప్ బుకింగ్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. విలేజ్ వ్యవసాయ సహాయకులు సిహెచ్.విజయ దుర్గ, కె.అమృత వర్షిణి మాట్లాడుతూ రైతులు నానో యూరియా వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించడం ద్వారా అధికాదాయం పొందవచ్చన్నారు. ఈ క్రాప్ బుకింగ్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంట నమోదుకు సంబంధించి వివరాలు తెలియజేశారు. ఈ పంట నమోదు చేయించుకోని రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే పంట నష్టానికి అర్హులు కాదన్నారు. రాయితీలపై ఎరువులు, విత్తనాలు పొందలేరన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బర్రే నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తమ పంటలకు, పశువులకు సంబంధించిన సమస్యలు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా సమాచారం పొందవచ్చన్నారు.

23న కరప మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -కరప

కరప మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.అప్పారావు తెలిపారు. స్థానిక మండల సమావేశం భవనంలో ఉదయం 10:30 గంటలకు ఎంపిపి పెంకే శ్రీ లక్ష్మీ సత్తిబాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుగుతున్నందున మండల స్థాయి అధికారులు అందరూ అభివద్ధి నివేదికలతో పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఆయన కోరారు. మండల పరిషత్ ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

విధులు సక్రమంగా నిర్వహిస్తే తగిన గుర్తింపు

ప్రజాశక్తి-గండేపల్లి

విధులు నిర్వహించడంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సక్రమంగా ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటే తప్పక గుర్తింపు లభిస్తుందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాల్లో కలెక్టర్ కృతికా శుక్లా ద్వారా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎంపిడిఒ బిఎస్‌కెవి. రామన్‌ను ఎంఎల్ఎ చంటిబాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిడిఒను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉదోగీ వారి విధులు సక్రమంగా నిర్వహిస్తే ఏదో ఒక రోజు ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చెలగళ్ల దొరబాబు, జెడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి, మంగతాయారు బాబు, జాస్తి వసంత్, సర్పంచ్ ముల్లంపాక సురేష్, పంచాయతీ కార్యదర్శి తరంగణి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



ఎంపిడిఒను సత్కరిస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

మంత్రికి సెర్ప్ ఉద్యోగుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కోటనందూరు

సిఎం వైఎస్.జగన్ సెర్ప్ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ జిఒ విడుదల చేయడంపై గురువారం మంత్రి దాడిశెట్టి రాజాను ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలం నుంచి పని చేస్తున్న తమ కష్టాన్ని సిఎం తెలుసుకుని జీతాలు పెంచడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సూర్యకుమారి, సిసిలు పాల్గొన్నారు.

హై వోల్టేజ్‌తో ఉపకరణాల దగ్ధం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట గాంధీనగర్ నూకాలమ్మ తల్లి గుడి వద్ద గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా హైవోల్టేజ్ రావడంతో ఇళ్లల్లోని గహపకరణాలు దగ్ధమయ్యాయి. నూకాలమ్మ తల్లి గుడి ఎదురుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఇటీవల కాలంలో అనేకసార్లు మరమ్మతులకు గురవుతున్న మొక్కుబడిగా పనులు చేసి ఎలక్ట్రికల్ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని, అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గాంధీనగర్ వాసులు వాపోయారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య కారణంగా గృహోపకరణాలు దగ్ధమయ్యాయని వాపోతున్నారు



తనిఖీ చేస్తున్న డిఎస్ఒ ప్రసాద్

ఎంఎస్ఒ తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కబాడీ వీధిలోని మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా సివిల్ సప్లై అధికారి ఎంవి.ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు అందించే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. నాణ్యతాపరమైన లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంఎస్ఒ విజయ్ కుమారి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు


అదుపు తప్పి బోల్తా పడిన లారీ

అదుపు తప్పిన లారీ

ప్రజాశక్తి-గోపాలపురం

అదుపుతప్పిన లారీ విద్యుత్ స్తంభాన్ని, కనకదుర్గమ్మ ఆలయాన్ని ఢీకొట్టిన సంఘటన గోపాలపురం శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం వైపు నుండి రాజమండ్రి వైపు వస్తున్న లారీ గోపాలపురం శివారులోకి వచ్చేసరికి అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. అనంతరం కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.

బ్లేడుతో దాడి కేసులో వ్యక్తికి ఐదేళ్ల జైలు

ప్రజాశక్తి - గోకవరం

వ్యక్తిపై బ్లేడుతో దాడి చేసిన కేసులో ముద్దాయికి న్యాయమూర్తి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్ఐ శివనాగబాబు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం గోకవరం గ్రామానికి చెందిన సింగవరపు ఏసు ప్రసాద్ 2018లో గోకవరం డ్రైవర్ కాలనీకి చెందిన బదిరెడ్డి దుర్గాప్రసాద్‌పై పాత కక్షలతో బ్లేడ్‌తో దాడి చేశాడు. అప్పటి గోకవరం ఎస్సై ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేశారు. దీనిపై ఎస్ఐ శివ నాగబాబు ఛార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం ముద్దాయి ఏసు ప్రసాద్‌పై నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరం అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి ఎస్.ప్రవీణ్ కుమార్ తీర్పు చెప్పారన్నారు.

వేధింపుల కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 1న అమలాపురం పట్టణం, ఎర్రవంతెన వద్ద ఉన్న శ్రీనివాస సీఫుడ్స్ కంపెనీలో ఉరేసుకుని చనిపోయిన కంపెనీ బాలం శ్రీనివాసరావు కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతికి కారణమైన నిందితుడు అడపా దుర్గ సత్య పవన్, మురమళ్ల శివ వీరారెడ్డి నాయుడును రిమాండ్‌కు తరలించమన్నారు. ఈ కేసు సమగ్ర దర్యాప్తు అనంతరం లభించిన సాక్ష్యాధారాలు మేరకు ఐపిసి సెక్షన్ 306, 34 కేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. ఇంకా పలువురు నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ దుర్గా శేఖర్ రెడ్డి నేతృత్వంలో ఎస్ఐ హరీష్ కుమార్ బృందం ఈ కేసు దర్యాప్తు చేస్తోందని డిఎస్‌పి తెలిపారు.


విజన్ ఆధ్వర్యంలో నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

విజన్ ఆధ్వర్యంలో నిత్యవసరాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో క్లబ్బు కార్యదర్శి ఎస్.శ్రీదేవి రెడ్డి సౌజన్యంతో వ్యాధిగ్రస్తులకు గురువారం నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎం.ప్రసూన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషం ఏదోకమూల నిరాశ్రయులకు సేవ చేసే ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అని అన్నారు. ఆ దిశగా తమ లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మనమెంత సంపాదించుకున్నాం అనేది ముఖ్యం కాదని, మనం ఎంతమందికి సహాయం చేశామన్నది ముఖ్యమన్నారు. ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న శ్రీదేవి రెడ్డి సేవలు అభినందనీయమని ప్రసూన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ శ్రీరామ్ గణేష్ ప్రసాద్, బి. వాణి, రమాసుందరి, శిరీష ,అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌కు వాటర్ యంత్రం అందజేత

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పాగా సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత పాగా సురేష్ కుమార్ గురువారం సామర్లకోట అర్బన్ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగుల కోసం మినరల్ వాటర్ మిషన్‌ను అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాగా వెంకటలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఈ యంత్రం అందించారు. ఈ సందర్భముగా పాగా సురేష్ కుమార్ మాట్లాడుతూ సేవా అనే దృక్పథంతో తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను తమ ట్రస్ట్ ద్వారా నిర్వహించనున్నట్లు చెప్పారు. కౌన్సిలర్ రెడ్నం సునీత, మాజీ కౌన్సిలర్ పాగా శిరీష, డాక్టర్లు పాల్గొన్నారు.

భూమి పాస్ బుక్స్‌లో 90 శాతం తప్పులు

ప్రజాశక్తి -కరప

గ్రామంలో జరిగిన భూ రీసర్వే అనంతరం వచ్చిన పాస్ బుక్స్ 90 శాతం తప్పులతో వచ్చాయని గ్రామస్తులు తెలుపుతున్నారని, వాటిని సరి చేయాలని కాకినాడ రూరల్ ఇన్‌ఛార్జి పంతం నానాజీ అన్నారు. గురువారం జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమంలో భాగంగా వేములవాడలో స్థానిక నాయకులు మిరియాల రాంబాబు, కృపాదానం, మహేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుకోవడానికి ఇంటింటికీ వెళుతున్న జనసేన పార్టీ కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీకి గ్రామంలో మహిళలు, ప్రజలు సమస్యలను తెలిపారు. 100 కుటుంబాలు నివసించే ఇబిసి కాలనీకి డ్రైనేజీ నిర్మించి నీరు పోయే మార్గం చూపలేదని ప్రభుత్వం ఇచ్చిన స్థలం లో గహాలు కట్టుకున్న వారికీ విద్యుత్ సౌకర్యం లేదని, ఎన్ని సార్లు అర్జీలు పెట్టిన అధికారులు స్పందించడం లేదని తెలిపారు.

సుంకటరేవులో గడపగడపకూ..

ప్రజాశక్తి - తాళ్లరేవు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవులో ఎంఎల్ఎ సతీష్ కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధి కరపత్రాలను ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, ఎంపిటిసి బల్ల సంధ్యారాణి, ఎరికే దుర్గా వీరబాబు, దడాల ప్రసన్నకుమార్, భూసారపు పద్మారావు, ఆకుల వెంకన్న, మోకా మధు, గునిపే విష్ణు, శేషారావు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పొన్నాడ

మార్గదర్శి చిట్స్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట-పెద్దాపురం రోడ్డులోని మార్గదర్శి చిట్స్ కార్యాలయంలో గురువారం కమర్షియల్ టాక్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోకి మీడియాను అధికారులు అనుమతించలేదు. దీంతో వివరాలు తెలియరాలేదు.

వందేభారత్ రైలు రద్దుతో ప్రయాణికుల ఇక్కట్లు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లాల్సిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ గురువారం రద్దయ్యింది. సాంకేతిక కారణాలతో రైలును ఇవాళ రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇవాళ ఉదయం 5.45 గంటలకు ఈ రైలు బయల్దేరాల్సి ఉంది. ఈ రైలుకు ప్రత్యామ్నాయంగా మరో రైలును ఏర్పాటు చేశారు. ఇది ఉదయం 7 గంటలకు బయలుదేరింది. ఈ రైలు కేవలం వందేభారత్ స్టాపుల్లోనే ఆగుతుందని రైల్వే అధికారులు వెల్లడించారు. సకాలంలో రైలు రాకపోవడంతో ప్రయాణం కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు ఇక్కట్లకు లోనయ్యారు.

పోషకాహారంతో శరీర పెరుగుదల

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మన శరీరానికి అవసరమైన అన్ని పదార్థాలను శరీరం స్వయంగా తయారు చేసుకోలేదని ఆహార పదార్థాల ద్వారా వాటిని అందించాలని పోషకాహార నిపుణురాలు మల్లీశ్వరి పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆహారం ఆరోగ్యాన్ని నిర్దేశిస్తుందనేది వాస్తమని, సరైన పోషక విలువలు గల ఆహార పదార్థాలను అందించక పోతే పోషకాహార లోపం ఏర్పడుతుందన్నారు. దీనివలన బుద్ధి మాంధ్యత ఏర్పడుతుందని అన్నారు. మన భావోద్వేగాలు, ప్రవర్తనను కార్బోహైడ్రేట్లు ప్రభావం చేస్తాయని అన్నారు. గోధుమ, వరి, పండ్లు, కూరగాయలను అధికంగా తీసుకోవాలని మల్లీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రైతుకూలి సంఘం నాయకులు

రామేశం మెట్టపై అక్రమ మైనింగ్ ఆపాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రామేశం మెట్టపై అక్ర మైనింగ్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్రామాల దళితులకు 960 ఎకరాల భూమిని ఈ మెట్టపై పంపిణీ చేశారన్నారు. 1987లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సాగుకు అనుకూలంగా కరెంటు, బోరులు వేయించారన్నారు. అటువంటి మెట్టను తమ లాభాల కోసం మట్టి మాఫియా దోచుకుంటున్నారన్నారు. ఈ ధర్నాలో డి.సురేష్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో పిడబ్ల్యుడి నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమిపూజ చేశారు. ఈ మేరకు మెట్టకూరు మూడు తూములు వద్ద మెయిన్ రోడ్డు పనులు, మెట్టకూరు పిజెఎన్ ప్రభుత్వ పాఠశాల అభివద్ధి, జనరల్ హాస్పిటల్‌లో మెటర్నిటీ వార్డు, ఒపిడి బ్లాక్, దరియాలతిప్పలో ఓల్డ్ ఒహెచ్‌టి పంపుసెట్టు ఆధునీకరణ, గిరియంపేటలో వాటర్ ట్యాంక్ ఆధునికరణ తదితర పనులు అభివద్ధి చేయనున్నట్లు ఎంఎల్ఎ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, పిడబ్ల్యుడి ఇఇ వీరసెల్వం, ఎఇ కాళ్ల నాగరాజు, జెఇలు భగవాన్, వీరాస్వామి పాల్గొన్నారు.

ఘనంగా కాటంశెట్టి రామ్మూర్తి పుట్టినరోజు

ప్రజాశక్తి - యానాం


రామ్మూర్తిని అభినందిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

ప్రముఖ వ్యాపారవేత్త, తెలగా (కాపు) అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కాటంశెట్టి రామ్మూర్తి పుట్టినరోజు వేడుకలు అభిమానులు, స్నేహితులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యానాం బైపాస్‌లో ఉన్న ఆయన ఆఫీస్‌లో ఉదయం 8 గంటల నుండి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రామ్మూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ముమ్మిడివరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సమక్షంలో భారీ కేకును కట్ చేసి విద్యార్థినులకు స్వీట్లు పంచారు. 600 మంది విద్యార్థినులకు భోజనాలు ఏర్పాటు చేశారు. తొలుత యానాంలో ఉన్న గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. కనకాలపేటలో ప్రభుత్వ పాఠశాలలో 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు, పెన్నులు, పెన్సిల్స్, కాంపస్ బాక్సులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ వైసిపి నేతలు, రామ్మూర్తి కుటుంబ సభ్యులు,అభిమానులు,స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధుని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - యానాం

వద్ధుడు యానాం బాలయోగి వారధి పైనుంచి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం తాళ్ళరేవు సీతారాంపురం గ్రామానికి చెందిన గాదే రాజు రామచంద్ర రాజు కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. గోదావరి దూకిన వెంటనే కొంతమంది వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు.అక్కడే ఉన్న సీగల్స్ బోటు సహాయంతో ఆ వద్ధుడిని కాపాడారు. ప్రథమ చికిత్స కోసం యానాం జిజిహెచ్‌కు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - యానాం

గుండెపోటుతో లారీ డ్రైవర్ మతి చెందాడు. ఈ సంఘటన యానాం పరిధిలోని బైపాస్ రోడ్‌లో గురువారం జరిగింది. ఎస్ఐ శేరు నూకరాజు వివరాల ప్రకారం..తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట, కోదాడకు చెందిన గంటా అంజయ్య (60) అమలాపురం వెళ్లాల్సి ఉండగా బుధవారం రాత్రి యానాం బైపాస్ హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో విశ్రాంతి కోసం లారీని పక్కకు పార్క్ చేశాడు. అదే సమయంలో నొప్పి రావడంతో గ్యాస్ నొప్పి అనుకొని నిర్లక్ష్యం చేశాడని క్లీనర్ చెప్పాడన్నారు. గురువారం మధ్యాహ్నానికి నొప్పి ఎక్కువ కావడంతో డ్రైవర్ సీట్ లోనే కుప్పకూలి కింద పడిపోయడన్నారు. యానాం జిజిహెచ్‌కు తరలించగా గుండెపోటుతో మరణించినట్లు నిర్ధారించారన్నారు. మృతదేహాన్ని జిజిహెచ్ మార్చురీలో భద్రపరిచినట్టు ఎస్ఐ నూకరాజు తెలిపారు.


పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ

వేట్లపాలెంలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెం (14వ వార్డు), చంద్రంపాలెం (4వ వార్డు) గ్రామ పంచాయితీల్లో ఖాళీగా ఉన్న వార్డ్ మెంబర్ పోస్టులకు ఎన్నిక జరగనున్న నేపథ్యంలో గురువారం మండలంలోని వేట్లపాలెంలో మండల పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ నెం.1లో పోలింగ్ స్టేషన్ నెం.14ఎ, 14బిలను ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణసత్యారెడ్డి తదితరులు పరిశీలించారు. ఏర్పాట్లపై పలు సూచనలు ఇచ్చారు. ఆ పంచాయితీలలోని ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకూ కోడ్ అఫ్ కండక్ట్ అమలులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. 19వ తేదీన పోలింగ్ జరుగు రోజు, 18వ తేదీ ముందు రోజు ఆయా గ్రామ పంచాయితీలలో పబ్లిక్ హాలిడే ప్రకటించాలని తెలిపారు.

జార్జిపేటలో జోరుగా ప్రచారం, ర్యాలీలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

జార్జిపేట పంచాయతీ ఉప ఎన్నికకు సంబంధించి ప్రచారం ఆఖరి రోజు ప్రచారం హోరెత్తింది. దీంట్లో భాగంగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని రెడ్డి భాగ్యలక్ష్మి ర్యాలీ చేశారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గుత్తుల సత్యవేణి ర్యాలీ నిర్వహించారు. ఇద్దరూ అభ్యర్థులు పోటాపోటీగా ర్యాలీ చేయడంతో జార్జిపేట పంచాయతీలో ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకుంది. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలతో ప్రచారం ముగియనుండడంతో వైసిపి, టిడిపి నాయకులు గ్రామంలో ర్యాలీలు చేపట్టారు.

కాలువ పూడ్చివేతతో కాకినాడ ముంపు

ప్రజాశక్తి-కాకినాడ

సామర్లకోట నుంచి కాకినాడ వైపు వచ్చే సామర్లకోట ప్రవాహానికి అడ్డుగా తూరలు వేసి కాకినాడ నుంచి నగరాన్ని ముంచేందుకు రియల్ వ్యాపారులు సిద్ధమవుతున్నారని నగర పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. అడుగడుగునా ప్రయివేటు వంతెనలు నిర్మిస్తుండడం వల్ల కాకినాడ నగర ప్రజలు పరిసర ప్రాంత గ్రామాలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ప్రతాప్ నగర్ వంతెన లైనులో కెనాల్‌లో మాధవపట్నం తూర్పు వైపున కొత్తగా తూరలు వేసి రెండు మార్గాలు ఏర్పాటయ్యాయని, ఇవి ప్రత్యేకంగా అక్కడి భూములు రియల్ ఎస్టేట్గా మార్కెట్ ధర పెరగడం కోసం చేసిన మాఫియా ఆగడాలుగా పేర్కొంటున్నారని రాజు చెప్పారు. దీనిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రియల్ వ్యాపారాల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని దూసర్లపూడి కోరారు.


మొక్కలు నాటుతున్న దృశ్యం


పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం అమలాపురం లోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. రాయుడు శ్రీరామచంద్రమూర్తి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహ రావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, యాలంగి వరప్రసాద్, సేవారత్న కరాటం ప్రవీణ్ ప్రసంగించారు. అనంతరం పలు ప్రాంతాల్లో విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌డి కె.శ్రావణ్ దిలీప్, బి.శ్రీనివాస్,స్నేహిత, దివ్య,డా.కె. హేమావిజిత,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఎస్ఐలకు సిఐలుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-ఆలమూరు


సిఐలు విద్యాసాగర్, దొరరాజు, క్రాంతి కుమార్

స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐలుగా పనిచేసి ముగ్గురు గురువారం సిఐ లుగా ఉద్యోగోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఎస్ఐగా సిహెచ్. విద్యాసాగర్‌కి ఆలమూరు పోలీస్ స్టేషన్ నందు తొలి పోస్టింగ్. పోలీసు స్టేషను భవన నిర్మాణానికి ఆయన కృషి చేశారు. సుదీర్ఘ కాలం పాటు ఎస్ఐగా పనిచేసి ఆ తర్వాత మండపేట రూరల్, రావులపాలెం, ఏలేశ్వరం, శంకవరం స్టేషన్లో ఎస్ఐగా పనిచేశారు. ఆ పక్కనున్న పి.దొరరాజు కూడా ఆలమూరు ఎస్ఐగా ఎక్కువ కాలం పనిచేసి మంచి గుర్తింపు పొందారు. మరో పక్కనున్న టి. క్రాంతి కుమార్ తక్కువ సమయం ఆలమూరులో పని చేసినప్పటికీ అందరి మన్ననలు అందుకున్నారు. ఈ ముగ్గురు సిఐలుగా ఉద్యోగోన్నతి పొందారు. దీంతో వారికి పలువురు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేత

ప్రజాశక్తి-ఆలమూరు


కిట్ అందజేస్తున్నసర్పంచ్ శ్రీనివాస్ తదితరులు

చెముడు లంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్టిఎస్ఎన్ఎం హైస్కూల్ విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 5 వేలు వాలీబాల్ కిట్టు గురువారం అందజేశారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివరాం కుమార్, ఎస్ఎంసి ఛైర్మన్ సుంకర శ్రీనివాస్, వైసిపి నేతలు అడబాల వీర్రాజు, దొండపాటి చంటి, మోటూరి సురేష్, దండుపాటి శ్రీను, బుద్దిగ వీర వెంకటరావు, పెంటపాటి వెంకన్న పాల్గొన్నారు.

నేడు ఉచితవైద్యశిబిరం

ప్రజాశక్తి-రావులపాలెం(ఆత్రేయపురం)

రావులపాలెం సత్య సాయి సేవా కేంద్రం నందు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలియజేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం12 గంటల వరకూ హోమియో వైద్య సేవలు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వైద్య నిపుణులు చర్మవ్యాధులు మరి యు దంత వైద్య సేవలు నిర్వహించి మం దులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు


గంగాధర్ ను అభినందిస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

సొసైటీ అభివృద్ధికి నూతన కమిటీ పాటుపడాలి

ప్రజాశక్తి-మండపేట

ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని సొసైటీ అబివృద్ధికి నూతన కమిటీ పాటుపడాలని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం మండపేట పిఎసిఎస్ ఛైర్మన్ గా నియమితులైన పెంకే గంగాధర్ అభినందన సభ స్థానిక ఆలమూరు రోడ్డులోని కల్యాణ మండపంలో జరిగింది. మాజీ ఎంఎల్ఎ డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసిపి జగ్గంపేట నియోజకవర్గ అబ్జర్వర్ వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, పార్టీ రాష్ట్రనేతలు కర్రి పాపారాయుడు, రెడ్డి రాజుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ బిసి సంక్షేమానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యమిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు సొసైటీ ఛైర్మన్ గంగాధర్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దంపతులను ఎంఎల్ఎ తోట తదితరులు ఘనంగాసత్కరించారు. కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, దేవస్థానం ఛైర్మన్ సూరంపూడి సత్యప్రసాద్, వైసిపి నాయకులు పిల్లావీరబాబు, దుగ్గిరాల రాంబాబు, లేగా వెంకన్న, తాడి రామారావు, వివిధ గ్రామాల సర్పంచులు,

అనంతలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రగతి శీల ప్రజాసంఘం నాయకులు వీరబోయిన అనంత లక్ష్మికి ఎ ఐకెఎంఎస్, పిడిఎస్‌యు, పివైఎల్ ప్రజా సంఘాలు ఘన నివాళి అర్పించారు. రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో స్థానిక బీసీ పేట లో వీరబోయిన అనంతలక్ష్మి స్వగ్రామం లో ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఎఐకెఎం ఎస్ జిల్లా నాయకులు వి.భీమా శంకర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బి.సిద్ధు, పివైఎల్ జిల్లా నాయకులు అంబటి కష్ణ మాట్లాడుతూ రామచంద్రపురం మండలంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలుగా, వెల్ల గ్రామ రైతు కూలీ సంఘం కమిటీ సభ్యురాలుగా 15 సంవత్సరాలు నుండి వీరబోయిన అనంత లక్ష్మి పని చేస్తోందన్నారు. ఆమె అనారోగ్యంతో ఈ నెల 8న చిన్నవయసులోనే మరణించిందని అన్నారు. అనంత లక్ష్మి కుటుంబానికి ప్రజా సంఘాలు నాయకులు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ నాయకులు చింతా రాజా రెడ్డి, వి.బుజ్జి, నగేష్, వరలక్ష్మి, నాగరాజు, వాసు తదితరులుపాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


విత్తనాలు అందజేస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని సర్పంచ్ సలాది ఊర్మిళా దేవి అన్నారు. విలసవిల్లి సచివాల యంలో గురువారం పిఎంఎజెఎవై పథకం ద్వారా ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి రైతులకు వ్యవసాయ పనిముట్లు, విత్తనాలను సర్పంచ్ ఊర్మిళాదేవి పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగుచేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ప్రకతి వ్యవసాయ సిబ్బంది జి. రామకృష్ణ, కె.మల్లికార్జునరావు, ఎం.సూరిబాబు, దినేష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఉపశమనం

ప్రజాశక్తి రామచంద్రపురం

వర్షాకాలం వచ్చినప్పటికీ ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూలై రెండవ వారం నుంచి సుమారుగా నెల రోజుల తరువాత ఎట్టకేల కు గురువారం వర్షం కురిసింది. గురువారం కురిసిన వర్షం వల్ల వాతావరణం కాస్త చల్లబడింది. ఇప్పటివరకు కురవలసిన వర్షాపాతం నమోదు కాకపోవడంతో వంటకాలవల లోనూ సాగునీరు లభ్యత అంతంత మాత్రమే ఉంది. ప్రస్తుతం అల్పపీడనద్రోణి ఏర్పడి మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.